నిశ్చయంగా, నీవు ఒక గొప్ప విషయం గురించి అడిగావు. అయితే, అల్లాహ్ ఎవరికి సులభతరం చేస్తాడో వారికి అది నిజంగా సులభం

ముఅద్ ఇబ్నె జబల్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన, అతను ఇలా అన్నారు: "నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా అడిగాను: 'ఓ రసూలుల్లాహ్ ! నన్ను స్వర్గంలోకి ప్రవేశపెట్టి, నరకం నుండి దూరం చేసే ఒక పని గురించి నాకు తెలియజేయండి.' అప్పుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "నిశ్చయంగా, నీవు ఒక గొప్ప విషయం గురించి అడిగావు. అయితే, అల్లాహ్ ఎవరికి సులభతరం చేస్తాడో వారికి అది నిజంగా సులభం: అల్లాహ్ ను తప్ప మరెవరినీ ఆరాధించకు, ఆయనతో మరెవ్వరినీ భాగస్వామిగా చేయకు, నమాజ్ స్థాపించు, జకాత్ ఇవ్వు, రమదాను మాసంలో ఉపవాసం పాటించు మరియు అల్లాహ్ యొక్క గృహానికి (కఅ'బా) హజ్ చేయి." తరువాత ఆయన ఇలా అన్నారు: "శుభాల (ఖైర్) యొక్క ద్వారాలను నీకు చూపించనా? ఉపవాసం ఒక కవచం, సదఖా (దానధర్మం) నీరు నిప్పును ఆర్పినట్లు పాపాన్ని ఆర్పివేస్తుంది, మరియు రాత్రి మధ్యభాగంలో ఒక వ్యక్తి చేసే (తహజ్జుద్, ఖియాముల్’లైల్) నమాజ్..." ఆ తర్వాత ఆయన ఈ ఆయత్ ను చదివారు: "{వారు (రాత్రులలో) తమ ప్రక్కలను తమ పరుపుల నుండి దూరం చేసి, తమ ప్రభువును భయంతో మరియు ఆశతో వేడుకుంటారు మరియు మేము వారికి ప్రసాదించిన జీవనోపాధి నుండి ఖర్చు చేస్తారు. కాని వారికి, వారి కర్మల ఫలితంగా వారి కొరకు (పరలోకంలో) కళ్ళకు చలువనిచ్చే ఎటువంటి సామాగ్రి దాచి పెట్టబడి ఉందో ఏ ప్రాణికీ తెలియదు} (ఖుర్ఆన్ 32:16-17) అనే వాచనం వరకు." ఆ తర్వాత ఆయన ఇలా అన్నారు: "ఈ విషయం యొక్క శిరస్సు, దాని మూలస్తంభం మరియు దాని శిఖరం గురించి నేను నీకు తెలియజేయనా?" దానికి నేను "అవును, ఓ రసూలుల్లాహ్!" అన్నాను. అపుడు ఆయన ఇలా అన్నారు: "ఈ విషయం యొక్క శిఖరం 'ఇస్లాం', దాని మూలస్తంభం 'నమాజ్', మరియు దాని శిఖరం 'జిహాద్' (అల్లాహ్ మార్గంలో సత్యం, న్యాయం కొరకు చేసే ధర్మపోరాటం)." తరువాత ఆయన ఇలా అన్నారు: "ఈ మొత్తం విషయానికి మూలాధారమైన దాని గురించి నేను నీకు తెలియజేయనా?" నేను "అవును, ఓ రసూలుల్లాహ్!" అన్నాను. అప్పుడు ఆయన తన నాలుకను పట్టుకుని ఇలా
అన్నారు: "దీనిని నీ ఆధీనంలో ఉంచుకో (నియంత్రించుకో)." దానికి నేను అన్నాను: "ఓ రసూలుల్లాహ్! మేము మాట్లాడే వాటికి కూడా మాపై శిక్ష విధింపబడుతుందా?" అప్పుడు ఆయన ఇలా అన్నారు: "నీ తల్లి నిన్ను కోల్పోవుగాక! ప్రజలను వారి ముఖాలపై లేదా వారి ముక్కులపై నరకంలో పడేసేది వారి నాలుకల పంట (మాటల ఫలితం) తప్ప మరొకటి ఉందా?" [ప్రామాణికమైన హదీథు] [అత్తిర్మిదీ నమోదు చేసినారు:]

ముఆద్ రదియల్లాహు అన్హు ఇలా అన్నారు: నేను ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తో ఒక ప్రయాణంలో ఉన్నాను, మరియు ఒక రోజు మేము నడుచుకుంటూ వెళుతున్నప్పుడు నేను ఆయనకు దగ్గరగా ఉన్నాను, అపుడు నేను ఇలా అడిగాను: "ఓ రసూలల్లాహ్! నన్ను స్వర్గములోనికి ప్రవేశింపజేసే మరియు నన్ను నరకం నుండి దూరంగా ఉంచే ఆచరణ గురించి చెప్పండి." ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంఇలా అన్నారు: "వాస్తవానికి నీవు ప్రజలు నిర్వహించడం కష్టతరమైన ఒక కార్యం గురించి అడిగావు, అయితే అల్లాహ్ ఎవరికి సులభతరం చేస్తాడో అది వారికి చాలా సులభం మరియు తేలిక - ఇస్లాం విధిగా ఆచరించమని ఆదేశించిన వాటిని ఆచరించు." మొదటిది: ఎవరినీ, దేనినీ ఆయనకు సాటిగా, సహవర్తిగా, భాగస్వామిగా నిలబట్టకుండా కేవలం అల్లాహ్’ను మాత్రమే ఆరాధించు. రెండవది: రాత్రంబవళ్ళలో విధిగా ఆచరించవలసిన ఐదు నమాజులు ఆచరించు – ఫజ్ర్, దొహ్ర్, అస్ర్,

ఉదాహరణకు తెలుగు భాషలో “నీ మొహం మండా” అనడం లాంటిది, ఇలా అనడం తెలుగు భాషలో అతని ముఖం నిజంగానే మండాలని పెట్టే శాపనార్థం కాదు అన్న విషయం మనందరికీ తెలుసు. తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: “మనుషుల నాలుకలు పండించే పంటలు - అవిశ్వాసం, అపనిందలు, తిట్లు, దూషణలు, చాడీలు మాట్లాడుట - ఇవి తప్ప మనుషులను మంటల్లోకి నెట్టివేసి వారి ముఖాలపై పడేలా చేసేది మరేదైనా ఉందా?”.

http://www.sunnah.global/hadeeth/te/show/66530